

# దొంగలున్నారు-జాగ్రత్త!

జొజిగుంట రామచంద్రరావు

పట్నాణం నడిమధ్యలో ఉంది ఆ సినిమా హాలు. క్రొత్త సినిమా విడుదల అయింది కాబోలు— సాయంత్రం నాలుగు గంటలకే ఫస్ట్ షో టిక్కెట్లకోసం జనం విరగలొక్కేసుకొంటున్నారు. నేల, బెంచి క్యూలు రోడ్డుమీదకుకూడా వ్యాపించిపోయి, ట్రాఫిక్ బంద్ అయ్యే పరిస్థితి ఏర్పడటంతో, 'క్యూ'లకు కాపలా ఉన్న కానిస్టేబుల్స్ జనాన్ని సర్దుబాటు చేయలేక సతమతమయిపోతున్నారు. ప్రతి ఒక్కడి కళ్లలోనూ ఏదో ఆత్రుత — టిక్కెట్ దొరుకుతుందా లేదా?—అని కాబోలు.

రిజర్వుడ్ క్లాస్ కౌంటరు దగ్గర కూడా క్యూ మూడు మడతలు పడి వుంది. అసలే వేసవి కాలమాయె. ఎండ కాస్తోంది. చెమటలు కారిపోతున్నా సరే! టిక్కెట్ అందుకోవాలనే తాపత్రయం ప్రతిఒక్కడి ముఖంలోనూ ద్యోతక మవుతోంది.

'అబ్బ! ఏమి క్యూ బాబూ! నేనీ మధ్య ఏ సినిమాకూ ఇంతపెద్ద 'క్యూ'లు చూడలేదు. ఈ వరస చూస్తే పిక్చరు బాగా లాగేట్టే ఉంది.' అన్నాడు లాస్ట్ అవరు ఎగకొట్టి రిజర్వుడు క్లాస్ క్యూలో నిలబడ్డ కాలేజీ స్టూడెంటు.

'అబ్బే ఏమి సుఖమండీ ఇలా మొదటిరోజు పిక్చరుకొచ్చి అవస్థపడటం?— ఛబ్బేబ్బే!— ఎరక్కపోయి రావడం అయింది అనుకోండి. ఏదో మా ఊళ్లో సినిమాలు ఎలాగూ లేవు! పనిమీద వచ్చాం కాబట్టే పనిలో పని చూసిపోతేపోలా అని వచ్చాముకానీ—ఇంత రష్ ఉంటుందని ముందే తెలిసుంటే ఈపాటికి మా ఊరెళ్లే బస్సులో ఉండేవాణ్ణి కానూ!—' వాపోయాడు బిజినెస్ నిమిత్తం పట్నం వచ్చిన ఆ ఊరొచ్చిన వ్యాపారి.

'ఏంతమాటన్నారూ? కాస్త కష్టపడితే మాత్రం ఏమండీ? మొదటిరోజే సినిమా చూడటంలో ఉన్న 'థ్రిల్' వేరు. ఒక విషయం చెప్తున్నా వినండి. ఈ ఊరు వచ్చినకొత్తలో సినిమా... ఒక్కసారి కూడా మొదటిరోజు పిక్చర్ చూడటం మిస్ అవలేదు—మానలేదు? మొదటిరోజు చూడటం అలవాటు పడిపోయిన నా అలవాటు మానుకోవడం ఇంపాజిబుల్, డియర్!—' కాలేజీ స్టూడెంటు కళ్లలో గర్వం తొణికిసలాడింది.

'ఈ లెటెస్టు పిక్చర్లో ఉండే సంలక్షణాలేం?' అని అనుకోని పెద్దమనుషులు కూడా అక్కడక్కడ లేక పోలేదు క్యూలో.

'ఎలాగైనా మునుపటి పిక్చర్ల స్టాండర్డు ఇప్పటి వాటికెక్కడుందండీ? నక్కెక్కడ, నాగలోక మెక్కడ అని!—అసలు ఆకాలం నాటి సినిమాలాంటిది మళ్లీ యీమధ్యన చూసెరుగుదుమా! ఆ కథ; మ్యూజిక్కూ, ఏక్షన్నూ! అబ్బ! తలచుకొంటూంటేనే కడుపు నిండి పోతుంది. ఇప్పుడూ వస్తున్నాయి చూడండి వెధవవి కుక్కగొడుగుల లాగ. వారానికి రెండు, మూడు వచ్చి పడుతున్నాయి. తలా, తోకా ఉండదు ఒక్క దానికీ! అరువు తెచ్చుకొన్న కథలతో, కాపీ సంగీతంతో—ఏమి పిక్చర్లండీ నా మొహం పిక్చర్లు! ఏదో అలనాటువద్ద వాళ్లం కనుక రావడంకానీ—' ఆవేశపడి పోయాడు ఒక నడివయస్కుడు.

ప్రక్కనే ఉన్న బెంచీ క్యూలోంచి ఉన్నట్లుండి ఏదో గొడవ బయలుదేరింది. క్యూ అంతా చెల్లాచెదరైపోయింది ఒక్కక్షణం. పోలీసులు పరిస్థితిని అదుపులోనికి తీసికొని రాలేక హడావుడి పడిపోతున్నారు. ఏవరికీ ఏంజరిగిందో అర్థం కావడంలేదు.

'ఏమండీ! కానిస్టేబుల్‌గారూ! ఏం జరిగిందసలు అక్కడ?' ఆత్రుతగా అడిగాడు రిజర్వుడు క్యూలోని వ్యాపారి ప్రక్కనుంచి దూసుకొని పోతున్న కానిస్టేబుల్ను.

'ఆ ఏ ఉందీ? దొంగెదవ ఎవడో గిబు కొట్టేసాట్ట. లబలబ లాడుతున్నాడు

పెద్ద మనిషి ఇప్పుడు—ముందే ఉండాల ఆ జాగ్రత్త—' విసుగుతో కూడిన జవాబు గాలిలో దూసుకు వచ్చింది.

'అరరే పాపం! ఎంతపోక్కం పోయిందో ఏమో!...అయినా అట్లా ఎట్లా పోయిం దంట? జనంలో ఉన్నప్పుడు కాస్త ఒళ్లు దగ్గిర పెట్టుకోవద్దా? డబ్బుతో వ్యవహార మయ్యే! కానీ పోతే మళ్లీ సంపాయించుకో గలమా—ఏమన్నానా? రోజులట్లా తగలడి పోతున్నాయ్. ఎవర్నీ నమ్మడానికి లేదు ఈ రోజుల్లో!—' వ్యాపారిగారి ఉపన్యాసం ఆరంభ మయింది.

'మొన్నా ఇలాగే అయిందండి మినర్వా టాకీసు దగ్గిర. పాపం అతనెవరో! వెయ్యి రూపాయలు ఉన్నాయిట జేబులో. ఎవరో సేఠ్ దగ్గిర అప్పు తెచ్చాడట, విశాఖ పట్నంలో చదువుతున్న తమ్ముడికి పంప టానికి. ఏముంది? ఎవడో దొంగవెధవ ఒడుపుగా జేబు కట్‌చేసి ఆ వెయ్యి లాగే సాట్ట. పాపం—ఎంత జాలేసిందో అతన్ని చూస్తే! ఎవరుమాత్రం ఏం చేయగలం చెప్పండి జాలిపడటం మినహా!' అన్నారెవరో కుర్చీలోనుండి.

'ఆ!! కండకావరం! లేకపోతే ఏమి టండీ? వెయ్యి రూపాయలు జేబులో పెట్టుకొన్నాట్ట! ఎవడో జేబు కత్తిరి స్తాంటే స్పృహలేకుండా ఉన్నాట్ట— ఎవడన్నా వింటే నవ్వుతాడు, డబ్బుతో ఎంత జాగ్రత్తగా ఉండాలి? అంతడబ్బు జేబులో పెట్టుకొని ఒళ్ళు పై తెలీకుండా ఉండటం మేనా? కాస్త వెనుకాముందూ చూసు కొంటూ ఉండక్కర్లే?—' మండిపడ్డాడు వ్యాపారి.

'దాన్దేముందిలెండి! పోవాల్సినయోగం ఉంది—పోయింది. అతనుమాత్రం ఏం చేస్తాడు?' సానుభూతి చూపించాడు ప్రక్క నున్న నడివయస్కుడు.

'ఆ! సింగినాదం; జీలకర్రానూ! అట్లాంటి మాటలు చెప్పకండి నాదగ్గిర. పోవాల్సినయోగం ఉంటం ఏమిటి? పోవడం ఏమిటి? జాగ్రత్తలేని మనుషుల కట్లాంటి ప్రాయశ్చిత్తం జరగాల్సిందే! ఏం? అందరికీ పోతున్నాయా డబ్బులు? ఉదాహరణకు నన్ను తీసికోండి లక్షలకు లక్షలమీద వ్యాపారం చేస్తున్నా. ఎప్పుడైనా ఒక్క పైసా పోయిందా?— పెద్దవాణ్ణి; చిన్నవాణ్ణి ఒకమాట చెప్తున్నా వినండి డబ్బుతో వెళ్ళేటప్పుడు అతిజాగ్రత్తగా మసలుకోవడం నేర్చుకోవాలి. ఆ తెలివితేటలు లేనప్పుడు డబ్బును జేబులో పెట్టుకొని తిరగడం పూర్తిగా మానుకోవాలి. అంతేకాని వేలకు వేలు జేబులో పెట్టుకొని సినిమా హా పుడిలో దానిసంగతే మర్చిపోతే ఎట్లా? చిన్నా ఇవాళ కాకపోతే రేపు చూస్తా


గెలవండి

వినోదా ట్రేడర్స్. (Regd). తణుకు (A.P)

Rs. 30,000

ఆల్‌కరెక్టు Rs. 25,000
1.2. తప్పులకు Rs. 5,000

(సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నడుపబడుచున్న సాహిత్య పోటి నెం. 11)

ముగింపు తేదీ 5-5-71. రిసొల్యూషన్ 12-5-71 (ఆంధ్రపత్రిక, జ్యోతి డైలీలలో)

ఎంట్రీ రుసుము రు. 1/- 5 ఎంట్రీలు రు. 4/-లు 12 ఎంట్రీలు రు. 9/-లు

ఆధారములు. 1) మనిషి కోక——ముంది [కుల / మత]
2) స్త్రీ—కాదు [అబల / సబల]
3) రాముడు ఒక— [అవతార పురుషుడు / రాజకుమారుడు]
4) —బేధాలేవి లేవు గదా! [దైవానికి / కాలానికి]
5) —ఎలా వుంటే అలా జరుగుతుంది [కర్మ / విధివ్రాత]
6) ఆ ప్రకృతి—కనుల కింపుగా వుంది [దృశ్యం / శోభ]
7) సంతోషమునందు—లేవు [శబ్దములు / అర్థములు]
8) పరమేశ్వరుడు— [దిగంబరుడు / అర్ధనారీశ్వరుడు]
9) పుట్టిన ప్రతి—చచ్చి తీరుతుంది [ప్రాణి / జీవి]
10) స్త్రీ హృదయం— చాలా లోతైనది [అగాధం]
11) —లేని మానవులెవరి? ఆశ / స్వార్థం
12) —శాశ్వతంకావు [జీవితాలు / సంపదలు]
13) —భగవద్భక్తితో నుందురు [వార్ధక్యంలో / చిన్నప్పుడు]
14) ఏమయినా సమాజంలో స్త్రీ జీవితం—మంటిదే [పూరేకు/గాజుపాత్ర]

నిబంధనలు :—(1) తెల్ల కాగితముపై పదములు వ్రాసి M. O. రశీదు లేదా క్రాసు చేయని I. P. O. గాని జతపర్చి పంపవలెను. (2) ఒకరు ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ఎన్ని ప్రైజులయినా గెల్వవచ్చును. అందరికంటె ఎక్కువ ఎంట్రీలు పంపినవార్కి మొదటి స్పెషల్ బహుమతి రు. 1500—లు, ద్వితీయ బహుమతి రు. 500—లు యివ్వబడును. (3) ఒకరికంటె ఎక్కువ విజేతలున్న బహుమతి మొత్తం సమానముగా పంచబడును. (4) మేనేజిమెంటువారిదే తుది నిర్ణయం. లావాదేవీలు తణుకు కోర్టులో పరిష్కరించాలి. (5) రచయిత (త్రి) వాడిన పదమే సరియైనది. (6) ఆక్షేపణలు ఉన్నచో ఫలితములు పడిన 10 రోజులలో రు. 10/—లు సంప్రతూ మాకు తెలియపర్చాలి. ఆక్షేపణలు విఫలమైనచో రు. 10/—లు కోల్పోవుదురు. (7) ముగింపు తేదీనాడు కూడ ఎంట్రీలు పంపవచ్చును. (8) విజేతల లిస్టు కావలసిన ఎంట్రీ ఫారముతో తమ అడ్రసు వ్రాసిన స్టాంపులు కవరు జతపర్చి పంపవలెను. (9) మీ ఎంట్రీలు, మనియార్డర్లు క్రింది అడ్రసుకు పంపండి.

వినోదా ట్రేడర్సు, (గవర్నమెంటు రిజిష్టర్డు నెం. 51), తణుకు, ప. గో. జిల్లా.

## నెం. 81: 16 క్లూలు (తెలుగు తర్జుమా)

**1.** అక్రమ ఆర్జన / విఫలత యొక్క ఏ భావమైనా నిశ్చయంగా ఆక్రమణ శీలతా భావమును హెచ్చించుతుంది మరియు దానిని వ్యక్తిగత సంఘర్షణను అనుసరించుతుంది.

**2.** మనము ఇతిహాసమందలి అత్యంత భగ్గున మండే (పేలెడు యుగం / స్థితిలో జీవించుచున్నాము.

**3.** కళయొక్క ఏ కృతికైనా ప్రశంస దాని గుణ దోషముల అంచనయై వున్నది. మరియు అది సభ్యత / వివేచకం యొక్క గుణదోషముల పరిమాణము కూడా అయివున్నది.

**4.** చట్టములు / సిద్ధాంతములు ఆవశ్యకములే కాని అవి అసంతృప్తి కరములు, మూలతః వర్ణనాతీతమైన వాటిని నిస్సార శబ్దములలో ప్రకటింప నుంకించుట సర్వదా అసంపూర్ణ యత్నం అయివున్నది.

**5.** మనుష్యుడు ఆధ్యాత్మిక జీవనంకోసం అంతర్గత పిలుపుగా భావించునప్పుడు నిర్బంధము / సంతృప్తి తనకే స్వయంగతం అని అతడు గుర్తించును.

**6.** దృఢ నిశ్చయములు / ధైర్యము లేని సంపాదకునికి గౌరవం అత్యల్పం.

**7.** ప్రకృతి యందలి అన్నిటికి దాని దాని అంత్యము మరియు ప్రయోజనము / కార్యము వున్నది.

**8.** మతము / మోజు సత్యమును నిరసించరాదు. కార్యాచరణకు ప్రత్యామ్నాయముగా కాగూడదు.

**9.** ప్రతి విషయమున్ను మనుష్యుని పెరుగకుండా / యోచించకుండా నిరోధించుటకు కుట్ర పన్నుచున్నది.

**10.** మనుష్యునియొక్క స్వయం సోమరితనం / అసహనం బాహాటమైన విశ్వమందు కేవలం ఒక మూరుమూల నివాసమే అయివుండును. తన యొక్క అంతర్గత మారు మూలయే.

**11.** సర్వ సామాన్య రూపంలో చూచిన యడల క్రియలన్నియు స్వాభావికం / మరల మరల జరుగునవే అయివున్నవి.

**12.** క్రొత్త జ్ఞానం సామాన్యమానవుని జీవనం / యోచనలోనికి జీర్ణించుటకు సర్వదా కొంతకాలం పట్టుతుంది. మరియు దానిని అలవరించుటకు అతనికి కొద్ది సమయమే పట్టుతుంది.

**13.** మానవత్వము ప్రేరేపించబడగలదు అని మీరు నమ్మునంత వరకూ మీరు దానిని ప్రేరేపించ / రక్షించ జాలరు!

**14.** వ్యక్తిత్వాలు / సమాజాలు అన్యోన్యసన్నిహిత సమైక్యతనొంద జాలవు వాటి సారము నానావిధం.

**15.** మానవుని మనోరంజన / ధర్మమునకు అవశ్యకమైనది ఎడతెగని ఆహ్వానం.

**16.** మనము అన్నిటికంటే అధిక మహత్త్వపూర్ణమని తలంచే దానికి స్వాగతం / పూజ జరుపుదుము.

## No. 81 : 16 CLUES

(1) Invariably, any feeling of unjust **Acquisition/Frustration** gives rise to a feeling of aggressiveness and there follows a clash of personalities.

(2) **We are living in a most explosive Age/Stage of history.**

(3) An appreciation of any work of art is an estimation of its qualities and defects; but it is also a measure of the qualities and defects of the **Civilization/Critic.**

(4) **Codes/Creeds** are necessary but unsatisfactory. They are always an inadequate attempt to express in cold words what is essentially inexpressible.

(5) When a man feels a vocation to the religious life, he recognises that the **Compulsion/Satisfaction** is personal to himself.

(6) An editor without **Convictions/Courage** gets little respect.

(7) Everything in nature has its end and **Explanation/Function.**

(8) **Faith/Fancy** must not disregard fact nor become a substitute for action

(9) Everything conspires to stop man from **Growing/Thinking.**

(10) It is man's own **Indolence/Intolerance** that will inhabit but one corner of the open universe, a corner of himself.

(11) Taken in the simplest form all activity is **Instinctive/Redetitive.**

(12) New knowledge always takes some time to filter down into the **Living/Thinking** of the ordinary man, and it takes a while for him to get used to it

(13) You cannot **Move/Save** humanity unless you believe that it can be moved.

(14) **Personalities/Societies** cannot absorb each other: their essence is diversity

(15) Man's need for **Recreation/Religion** is a constant Challenge.

(16) We **Welcome/Worship** what we think is worth the most.

---

లిట్‌క్రిట్ కొటేషను లన్నియు రచయితల రచనల నుండి గ్రహింపబడినవి. అవి వేనికవే పూర్తి అర్థములు గలవి. ఒక్కొక్క క్లూకు మారు పదములు అక్షర క్రమమున యేర్పాటు చేయబడినవి. మొదటి మారు పదముల యొక్క అక్షరక్రమమున క్లూ లన్నియు యేర్పాటు చేయబడినవి. లిట్‌క్రిట్ పిక్టో అఫిషియల్ సొల్యూషనుతో రచయితల పేర్లు, వారి రచనల పేర్లు ప్రకటింపబడును.

# దొంగలున్నారు...

వెధవది! డబ్బుపోతే తిరిగి రేపు సంపాదించగలనా ?–

నేనున్నానంటే—గొప్ప చెప్పుకొంటున్నానని అనుకోకండి మరి! ఎప్పుడు చూచినా వేలూ, లక్షలూ డబ్బులో మసలుతూ ఉంటాను. ఎన్నడూ రాని పోయి ఎరగను. ఏపనిలో ఉన్నాసరే ఒకకన్ను జేబుపై తప్పకుండా ఉండి తీరుతుంది—

ఒకసారి ఇలాగే! ఏదోపనిమీద బెజవాడ వెళ్తున్నాను. ట్రైనంతా కిటకిట లాడి పోతోంది. వెధవది, ఈ కాస్త దూరానికి సెకండ్‌క్లాసు కూడా ఎందుకని థర్డ్‌క్లాసులోనే ఎక్కాను. కాస్సేపటికి ఎలాగైతేనేం ఒక సీటు సంపాయించాను. నదిరోజులు మహా మాయె మరి! అందుకని రెండు సూట్‌కేసులూ, ఒకపెద్దదిగా అనీ, ఇవి ఉన్నాయి. క్యాష్‌ఉన్న సూట్‌కేసును దగ్గిరుంచుకొని, బట్టలున్నదాన్ని పైన పెట్టాను. నాదగ్గిర ఒక సుగుణముంది చెప్పకపోవడమేం? నే నెప్పుడు ప్రయాణం చేసినా సాధారణంగా మాత్రం ఎవరిమీదా పడి పస్తే బయటకు పోను!— అట్లాగే కూర్చొని ఉన్నాను.

రాత్రి పది అయిందేమో! కళ్ళు మూరుకొని పోతున్నాయి. ఎప్పుడు ఎక్కాడో ఏమో? నేను చూడనేలేదు ఎర్రటి చారల చొక్కా. అదేరంగు నిక్కరు; చింపిరి జుట్టుతో దొంగవెధవలాగ ఒకడు పైన పెట్టిన నా సూట్‌కేసును చిదేపనిగా మూస్తూడటం నా కళ్ళపడింది. వీడివరస చూస్తే, నన్ను నిద్రపోనిచ్చి ఆ సూట్‌కేసు కాస్తా కొట్టేసేట్టున్నాడని అనిపించింది. వీడిసంగతి ఏమిటో తేల్చాలి అనుకుని అరమోడ్పుగా కళ్ళు మూసుకొని నిద్ర పోతున్నట్లు పడుకొన్నాను. అట్లా ఒక్క పావుగంట గడిచిందో లేదో ట్రైను ఎక్కడో ఒకస్టేషన్లో ఆగింది. వాడు లేచి మెల్లగా సూట్‌కేసును చేతబుచ్చుకొన్నాడు నేను నిద్రపోయాననుకదా అని!— అంతే—ఒక్క ఉదుటునలేచి గట్టిగా వాడిచేయిని పట్టుకొని వెధవను పోలీసుల కప్పగించాను.

ఇంతకూ ఇది ఎందుకు చెప్పొచ్చానంటే—ఎక్కడ చూస్తే అక్కడ దొంగవెధవలు ఆట్లా చెలరేగి పోతున్నప్పుడు మనం కొద్దిగా జాగ్రత్తగా మెలగాలని చెప్పాలని. మా అబ్బాయి అమెరికాలో ఉన్నాడుగా!

(56 వ పేజీ చూడండి)

గార్డెన్‌రీచ్‌లోని ఆగ్నేయ రైల్వే కేంద్ర కార్యాలయంలో పెర్సనల్ శాఖలో హెడ్‌క్లర్క్‌గా పని చేస్తున్న శ్రీ ఎం. ఎస్. రావు తెలుగు మాతృభాషగా గల కేంద్ర ప్రభుత్వోద్యోగుల మధ్య న్యూఢిల్లీలోని కేంద్ర సచివాలయ హిందీ పరిషత్ ఇటీవల నిర్వహించిన హిందీ వ్యాసరచన పోటీలలో పిల్గొని అత్యుత్తమ బహుమతిని పొందారు.

ఇటీవల ఉగాది రోజున న్యూఢిల్లీలోని షివ శంకర్ హాలులో పరిషత్ ఏర్పాటు చేసిన జాతీయ బహుమతి ప్రదాన సభలో భారత ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. పాటక్ ఈ బహుమతిని శ్రీ రావుకు

# అవీ-ఇవీ...

అందజేశారు.

గార్డెన్‌రీచ్‌లోని హిందీ పరిషత్ గత సంవత్సరం నిర్వహించిన హిందీ వ్యాసరచన పోటీలలో కూడ శ్రీరావు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు.

జాతీయ సమగ్రతపై గత ఏడాది పశ్చిమ బెంగాల్‌లోని వర్కర్ టీచర్స్ మధ్య నిర్వహించ బడిన ఆంగ్ల వ్యాసరచన పోటీలలో కూడ శ్రీరావు పిల్గొని కేంద్రప్రభుత్వ, కార్మిక, పునరావాస మంత్రిత్వశాఖ నుండి నగదు బహుమతిని పొందడమే గాక గత సంవత్సరం బొంబాయిలో జరిగిన జాతీయ సదస్సులో పశ్చిమబెంగాల్‌కు వర్కర్ టీచర్స్ తరపున ప్రాతినిధ్యం వహించారు. (ఎ. వి.)

*   *   *

ఆర్. ఏ. భుజంగం మెమోరియల్ నాటికల పోటీలు గత సంవత్సరంలాగే యీ ఏడాదికూడ మార్చి నెల 13, 14, 15 తారీఖులలో నాగపూర్ ఆంధ్రా అసోసియేషన్ భవన ప్రాంగణంలో జరిగాయి.

[ఎ. వి.]


## ఆటోమేటిక్ 50 షాట్సు

### జర్మన్ సమూనా రివాల్వరు

లైసెన్సు అక్కరలేదు. లైసెన్సు అక్కరలేని ఈ ఆటోమేటిక్ 50షాట్ల పిస్టల్ మీకు రక్షణ ఇస్తుంది మీరు దొంగలనుండి,




వన్యమృగములనుండి మిమ్మును రక్షించుకోనవచ్చును. పిక్‌నిక్, ప్రయాణం, డ్రామా సన్నివేశాలకు ఉపయోగపడును. ఇది ఆటోమేటిక్ పెద్ద శబ్దం, నిప్పును ఇస్తుంది. ధర రు. 22. వి.పి.పి. చార్జి రు 3.50 150 షాట్సు ఉచితం. అదనం ప్రతి 100 కి రు. 3/-. లెదర్ కేసు రు. 5/-.

PARKER AGENCIES (WAPT-22)
Post Box No. 1279, Delhi-6.


# దొంగలున్నారు...

(46 వ పేజీ తరువాయి)

వాడు చెప్తాడు అసలు అక్కడ దొంగతనం అంటే ఏమిటో తెలియదుట—అదీ దేశం అంటే! అట్లాంటిచోట మనం ఎంత అజాగ్రత్తగా ఉన్నా ఫర్వాలేదు. ఆ పద్ధతి ఇక్కడెట్లా కుదుర్తుంది? అడుగుతీసి అడుగువేస్తే ఒక దొంగవెధవాయె మరి!—' ఉపన్యాసానికి ఇంక అంతూ దరీ కన్పించడం లేదు.

ప్రక్కన ఉన్నవారు ఇంక యీ ఉపన్యాసం భరించేస్తితని కోల్పోయారు. ఆపక పోతే ఇంక యీాయన ఎంతసేపైనా ఇలాగే కొనసాగిస్తాడేమో నన్నభయం అందరి నరాలను జలదరింప చేసింది.

'ఏమిటీ వెధవ బుకింగ్? ఎంతసేపటికీ తెరచి ఏడవడేం?— ఇలా ఎంతసేపని నిల్చోడం? కాళ్ళు పీకేస్తున్నాయి బాబూ!—' మాట మళ్ళించాడు ప్రక్కవ్యక్తి అప్పటికైనా ఆపుతాడేమోనని.

హితోక్తులు చెప్తున్నా విన్పించుకోకుండా తనను మధ్యలో ఆపటానికి ప్రయత్నిస్తున్నందుకు ఒళ్ళు మండిపోయింది వ్యాపారికి.

'తెరుస్తాడు లేవయ్యా! తొందర పడ్తావేం? తొందరపడ్తే పన్నవుతాయా? నిదానం ఉండాలి దేనికైనా. — నీ సంగతి నువ్వు చూసుకొంటే సరిపోతుందా? వాళ్ళకేం సాధక బాధకాలున్నాయో ఆలోచించ నక్కర్లా?'—కసిరాడు అర్థంలేని కోపంతో.


'అదుగో బుకింగ్ తెరిచాడు' అన్నారెవరో వెనుకనుండి.

అంతే! ఒకటే త్రోపిడి మొదలైంది. అంతకుముందు క్యూ ఎలా ఉండేదో ఎవరూ పోల్చుకోలేక పోయారు. వెనుకవాళ్ళు ముందుకు వచ్చారు. ముందు వాళ్ళు వెనుకకు పోయారు. కొందరుమాత్రం త్రోపిడికి తట్టుకోలేక క్యూలోంచి బయటపడ్డారు.

వ్యాపారిమాత్రం యీ త్రోపిడిలో వెళ్ళి సరిగ్గా బుకింగ్ కిటికీముందు పడ్డాడు. ముందు నిలబడ్డవాళ్ళు ఏమయ్యారో మరి!— ఒక్కసారిగా అంత ముందుకుపోయిన వ్యాపారిని, చూచి వెనుకనున్న వాళ్ళకు ఆశ్చర్యం, అసూయా కూడా కలిగాయి.

'ఎంతైనా వ్యాపారి వ్యాపారే! అదృష్టజాతకుడే ప్రతి విషయంలోనూ'—అన్నారు ఏవరో అక్కసు పట్టలేక.

'ముందుకుపోతే పోయాడు! సరే! టికెట్ తీసికోకుండా ఇంతసేపు ఎందుకు అలా నిలబడ్డాడు' అని చిరాకుతో ఇంకెవరో అంటూండగానే 'అయ్యో! పర్స్! నాపర్స్!' అన్న ఆర్తనాదం బుకింగ్ కిటికీ ముందు నుంచి బిగ్గరగా విన్పించింది.



...nted and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press: 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.